పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు



# కాటేస్తున్న కాలుష్యం

## చోద్యం చూస్తున్న అధికారులు

**సీతారాంపురం పెన్ పవర్ - ఏప్రిల్15**

సీతారాంపురం మండల పరిధిలోని పంచాయతీ బస్టాండ్ దగ్గర నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వరకు ఎటు చూసినా చెత్తాచెదారమే దర్శనమిస్తూ దుర్గంధంతో ప్రజలు అనేక ఇబ్బంది పడుతున్నారు. బస్టాండ్ సెంటర్ నందు టీ దుకాణాలు మరియు హోటల్స్, బ్రిడ్జి పక్కనే డాబాలు ఉన్నాయి అక్కడి నుంచి వచ్చే చెత్త చెదారమంతా బస్టాండ్ సెంటర్ నందు గల బ్రిడ్జి దగ్గర వేస్తున్నారు డాబాల్లోన్ని వాటర్ గ్లాసులు చేపల దుకాణం వాళ్లు ఈ దుకాణం వాళ్లు వేసే గ్లాసులు వల్ల పందులు చేరి ప్రజలకు ఆరోగ్య సమస్యలు దరిచేరుతున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన ఎవరిపైన చర్యలు తీసుకోవడం లేదంటూ మండలంలోని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఇలా చెత్తాచెదారం వేయకుండా దుకాణం, డాబాల, యజమానుల పై తగు



చర్యలు తీసుకోవాల్సిందిగా మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన అళహరి సుధాకర్

**కావలి పెన్ పవర్ - ఏప్రిల్ 15**



జనసేన పార్టీ కావలి అధికార ప్రతినిధి రిషికేశ్ జన్మదిన సందర్భంగా 13 వ వార్డ్ ఇంచార్జ్ పవన్ ఆధ్వర్యములో వైకుంఠపురములో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అళహరి సుధాకర్ ప్రారంభించారు. తదుపరి ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున పాదచారులకు మజ్జిగ అందించాలని చలివేంద్రం ఏర్పాటు చేసిన జనసేన నాయకులను అభినందించారు. జనసేన పార్టీ ఎప్పుడు ప్రజలకు సేవలు అందించడములో ముందు ఉంటుంది. త్వరలో జనసేన పార్టీ తరుపున ఇంకా పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఆత్మకూరు ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్, సర్వేపల్లి పి ఏ సి సురేష్ , కోవూరు పి ఏ సి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోబ్బా సాయి, పవన్ కల్యాణ్ ఫాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్, నాయకులు దీపూ, మల్లి మరియు టీడీపీ -జనసేన నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే





**కావలి పెన్ పవర్ - ఏప్రిల్ 15**

ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి కావలి కీర్తి ప్రతిష్టలను పెంచిన శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ విద్యార్థులను ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అభినందించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు మంగళవారం ఎమ్మెల్యేను వారి కార్యాలయంలో కలిశారు. విద్యార్థులను ఆయన అభినందించారు. ఇష్టమైన కోర్సు తీసుకొని నచ్చిన వృత్తి ఉద్యోగాలలో రాణించాలని వారిని అశీర్వదించారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన కాలేజీ అధ్యాపకులను, యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎస్ వెంకయ్య, డైరెక్టర్లు పి వి ఎస్ ప్రసాద్, ఎం కొండయ్య, ప్రిన్సిపాల్ టీ.వీ. లుకో ధర్. తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన దానం అంకయ్య.

**కావలి పెన్ పవర్ - ఏప్రిల్ 15**

కావలి రూరల్ మండలం చలంచర్ల గ్రామానికి చెందిన దానం అంకయ్య మంగళవారం ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన ఉగాది పురస్కారాల్లో జానపద రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు అంకయ్య కళారత్న (హంస) అవార్డును మంత్రి కందుల దుర్గేష్ చేతులమీదుగా అందుకున్నారు. కళారత్న అవార్డును అందుకొని కావలి కి కీర్తి ప్రతిష్టలు పెంచిన అంకయ్యను ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకుడు గుర్రం సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

## సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా

**కావలి పెన్ పవర్ - ఏప్రిల్ 15**

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పులుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్కాస్ రద్దు చేసి ప్రైవేటు ఏజెన్సీలకు కార్మికులను అప్పగించాలని చూస్తున్నదని ఈ ఆలోచన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అప్కాస్ వచ్చిన తర్వాత కార్మికులకు భద్రత, ప్రతి నెల జీతాలు వస్తున్నాయని ప్రతినెల జీతాలు వస్తున్నందున వారి కుటుంబాలకు ఒక వెసులు బాటు పలుగుతుందని ఇప్పుడు మరల అప్కాస్ రద్దు చేసి ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం చూడడం మరలా కార్మికులను ఇబ్బందులకు గురి చేయడమేనని గతంలో ప్రవేటులో ఉన్నప్పుడు కార్మికులకు సక్రమంగా జీతాలు వచ్చేవి కావని పని భారం ఎక్కువగా ఉండేదని పోరాటాలు చేస్తేనే జీతాలు వచ్చేవని ఆ విధానం మరలా ఇప్పుడు తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం చూడడం చాలా దుర్మార్గం అన్నారు. అప్కాస్ ను రద్దు చేస్తే కార్మికులను పర్మినెంట్ చేయాలని, రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని రిటైర్డ్ అయిన




కార్మికుల కుటుంబాలలో ఒకరికి పని కల్పించాలని, కార్మికుల సమస్యలు అన్నిటిని పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై. కృష్ణమోహన్, సిఐటియు



నాయకులు జి. మధుసూదనరావు, యూనియన్ అధ్యక్షులు తురక సీనయ్య, బిడదల మహేష్ ,నాయకులు ఎం బాలయ్య, ఒంగోలు రమేష్, కావలి బాబు, జలదంకి సీనయ్య, మహిళా నాయకులు పరుసు చిన్నమ్మ, లేటు రాజ్యలక్ష్మి, పల్లెపాటి అనిత, అపాటి జ్యోతి, నారాయణమ్మ తో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మక చరిత్రగల ఎఆ హై స్కూల్‌లో ప్రభుత్వ జూనియర్

**- డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేయాలి.**

**కావలిని అభివృద్ధి బాటలో పయనింపజేస్తున్న మన ఎమ్మెల్యే దృష్టి పెట్టాలి.**

**సి. శారద విశ్రాంత ప్రధానోపాధ్యాయిని**

**కావలి పెన్ పవర్- ఏప్రిల్ 15**

కావలి పట్టణంలో ప్రతిష్టాత్మక చరిత్ర కలిగిన జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయిని సి. శారద తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు ఎందరో విద్యావేత్తలు , విద్యాదాతలు , వాణిజ్యప్రముఖులు , రాజకీయవేత్తలు విభిన్న ఉన్నత రంగాల్లో స్థిరపడిన ప్రముఖులు , ఎందరో శాసనసభ సభ్యులు చదువుకున్న విద్యానిలయం ఇది అని దీనికి దగ్గరలో పేద బడుగు బలహీన దళిత వర్గాల కాలనీలలో నివసించిన ఎందరో ఈ పాఠశాలలో చదివి ఉన్నత దశకు చేరారు అన్నారు. ఆనాడు 12 వ తరగతి , సెవెంత్ ఫారం కోర్సులేగాక మల్టీ పర్పస్ కోర్సులుండేవి అని ప్రస్తుతం సువిశాల స్థలం , క్రీడా మైదానాలు , %ఏ% షేప్ ( రూపం ) లో ఉన్న ఈ పాఠశాల %ఐబ్బు% వరకు విద్యాభ్యాసం జరుగుతున్నది అని ఈ ఫోటోలో కనిపించే శిథిలావస్థలో ఉన్న హాలును పునర్నించి ప్రభుత్వ కాలేజీని స్థాపించాలి అన్నారు. కావలిలో ప్రస్తుతం జవహర్ భారతి జూనియర్ - డిగ్రీ కళాశాలలు ఎయిడెడ్ రంగంలో ఉండగా ప్రభుత్వ రంగంలో ఒక్క కళాశాలకూడా లేకపోవడం తీవ్ర విచారకరం అన్నారు. వచ్చిన ప్రభుత్వాలేవీ ఈ జిల్లా పరిషత్ పాఠశాలను జూనియర్ - డిగ్రీ కళాశాలగా అభివృద్ధి చేయడం అత్యావశ్యకం అన్నారు. పేద బడుగు వర్గాల విద్యార్థులు లక్షల్లో ఫీజులు చెల్లించి కార్పొరేట్ - ప్రైవేట్ కాలేజీలల్లో చేరలేక పదవ తరగతితో చదువుకు స్వస్తి చెప్పాల్సి వస్తున్నది అని విద్యాదీవెన , వసతి దీవెన లేని ఈ పరిస్థితుల్లో విద్యార్థులు పదవ తరగతి , ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు వెలువడిన తర్వాత పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఇంటర్మీడియట్ , డిగ్రీ కోర్సుల్లో





చేరేందుకు కార్పోరేట్ కళాశాలలు తప్ప ఒక్క ప్రభుత్వ కాలేజీ లేదు అని తెలిపారు. అన్ని వసతులున్న జిల్లా పరిషత్ హై స్కూల్ లో జూనియర్ , డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసేలా కావలిని అభివృద్ధి బాటలో పయనింపజేస్తున్న , మన ఎఆ హై స్కూల్ స్థాయిని పెంచి ఇక్కడ జూనియర్ - డిగ్రీ కళాశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసేలా పూర్తి స్థాయి చర్యలను తీసుకునేందుకు దృష్టిపెట్టాలని కోరారు.

## ఆర్. డబ్ల్యు. యస్. ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం





**కావలి పెన్ పవర్ - ఏప్రిల్ 15**

కావలి గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో చలివేంద్రంను ఆ శాఖ కార్యాలయం ముందు డి.ఇ లీలా ప్రకాష్ మంగళవారం ప్రారంభించారు. ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా కే పరిమితమైన తమ శాఖకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వేసవి లో అవసరమైన చోట ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో తొలి గా కార్యాలయం వద్ద ప్రజా కోసం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రోహిణి కార్తె లో కీలక మైన సమయాలలో కొన్ని గంటలు మజ్జిగ ను కూడా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. చలివేంద్రం ఏర్పాటు ను పర్యవేక్షిస్తున్న ఎ.ఇ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఇక్కడ ఏర్పాటు చేసిన గ్లాసులను పరిశుభ్రత తో వాడుకోవాలని పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కోరారు. గ్రామీణ నీటి పారుదల శాఖ నూతనంగా చలివేంద్రం ఏర్పాటు చేయడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. నిత్యం ప్రజల రద్దీతో ఉండే ఈ ప్రాంతంలో ఇది అందరికీ ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమం లో శాఖ సిబ్బంది జయరామయ్య, వేణు,గిరి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కు బాధితునికి కొండంత అండ

**అభాగ్యనికి అండగా నిలిచిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

**9 లక్షల తొమ్మిది వేల సహాయ నిధి చెక్కును బాధితునికి అందజేసిన ఎమ్మెల్యే**




**ఉదయగిరి పెన్ పవర్- ఏప్రిల్ 15**

సీఎం సహాయ నిధి చెక్కు బాధితునికి కొండంత అండగా నిలుస్తుంది. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం ఖర్చులకోసం కుటుంబాన్ని గుళ్ళ చేసుకొనే అభాగ్యులకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆర్థిక భరోసాను కల్పిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం వింజమూరు మండలం బుక్కాపురం పంచాయతీ కి చెందిన స్థానిక గ్రామస్థుడు ఆయన సతీమణి యన్న బత్తిన లక్ష్మి ఆరోగ్యం కోసం శక్తికి మించి ఖర్చు చేశారు. అయినప్పటికీ దురదృష్టవశాత్తు ఆమె మరణించింది. అయినప్పటికీ వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు వైద్యం కోసం ఖర్చులు చేసిన నగదులో కొంత భాగమైన సహాయం చేయాలన్న దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి నుండి తొమ్మిది లక్షల తొమ్మిది వేల రూపాయలు మంజూరు చేయించి ఆ చెక్కును బాధితుడు యన్న బత్తిన మస్తాన్ కు వింజమూరు లోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు మస్తాన్ మాట్లాడుతూ మా కుటుంబానికి సీఎం సహాయనిధి ఎంతో బాసటగా నిలుస్తుందని ఎమ్మెల్యే ని జీవితంలో మరిచిపోను అని ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాను అన్నారు.

# దాతృత్వం చాటుకున్న సబ్ ఇన్స్పెక్టర్ ఒట్టూరు శ్రీనివాసులు.

**తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ పేద విద్యార్థినికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత.**




**కావలి పెన్ పవర్- ఏప్రిల్ 15**

కావలి పట్టణం నివాసులు వృత్తి రీత్యా నెల్లూరులో సబ్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న ఒట్టూరు శ్రీనివాసులు వారి తండ్రి కీ శే ఒట్టూరు.మాలకొండయ్య 5 వ వర్ధంతిని పురస్కరించుకుని కావలి విట్స్ కాలేజీలో పూర్తి చేసుకొని తన ఒరిజినల్ సర్టిఫికెట్స్ తెచ్చుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సాయి ప్రియకు సర్టిఫికెట్స్ ఇప్పించేందుకు తమ వంతుగా 10,000 రూపాయలను సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎం వి ఎన్ ప్రసాద రావు, ఎం చంద్రశేఖర్లు మాట్లాడుతూ వరకు చదువుకోని కాలేజీలో ఉన్న తన ఒరిజినల్ సర్టిఫికెట్స్ తెచ్చుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న సాయిప్రికు అండగా నిలిచి నేడు సంయుక్త సేవా సంస్థ ద్వారా 10 వేల రూ అందజేసిన సబ్ ఇన్స్పెక్టర్ ఒట్టూరు శ్రీనివాసులుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. సాయిప్రియ మాట్లాడుతూ తన గురించి సురేంద్ర అన్నకు తెలియజేసిన వెంటనే స్పందించి వారి గ్రూపు సభ్యులకు తెలియజేశారని తెలిపారు. తన గురించి సురేంద్ర అన్న ద్వారా తెలుసుకున్న ఆ సంస్థ సభ్యులు బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ విట్స్ కాలేజీ యాజమాన్యంతో మాట్లాడి లక్ష రూపాయలు కట్టాల్సిన ఫీజును 40 వేలు కట్టి సర్టిఫికెట్స్ తీసుకొని వెళ్ళేలా మాట్లాడినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తన పరిస్థితిని గమనించిన సబ్ ఇన్స్పెక్టర్ ఒట్టూరు శ్రీనివాసులు తనకు 10వేల రూ ఆర్థిక సహాయాన్ని అందజేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థకు ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నానని చెప్పారు.ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ సభ్యులు ఎం వి ఎన్ ప్రసాద రావు, రిటైర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఎం చంద్రశేఖర్లు పాల్గొని సాయిప్రియకు నగదు అందజేశారు.

# కన్వెర్జెన్స్ పై అవగాహనా కార్యక్రమం

**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 15**

నమస్తే సార్... మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం నాడు ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్,అంగన్వాడి డిపార్ట్మెంటు, పంచాయతీ కార్యదర్శులు లకు కన్వర్జెన్స్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్యంగా 2025- 26వ సంవత్సరానికి నమోదు, డ్రాప్ అవుట్ , ట్రాన్సిషన్ అనే అంశాలపై మండలంలోని అందరు ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. బడి ఈడు గల పిల్లల్ని అలాగే డ్రాప్ అవుట్ అయిన పిల్లల్ని అలాగే అంగన్వాడీలో 5 ప్లస్ ఉన్న పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేశారు.ఎంపీడీఓ పరిధిలోని అన్ని పాఠశాలలో ట్రాన్సక్షన్స్ 15వ తేది నుంచి 20 వరకు ఎన్రోల్మెంట్ డ్రైవ్ 21 వ తేది నుండి 23 వరకు తప్పనిసరిగా అమలుచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి డాక్టర్.పి. సుజాత , మండల విద్యాశాఖ అధికారులు శ్రవిచంద్రబాబు హరిబాబు , డిపై ఎంపిడిఓ నాగేశ్వరరావు అంగన్వాడి సూపర్వైజర్ రమా దేవి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు సిఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.

# పోషక విలువలతో కూడిన పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం.

**మాతా శిశు ఆరోగ్య పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు.**

**గర్భవతులు ,బాలింతలు, చిన్నారులు అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.**

**పోషణ పక్వాడ పక్షోత్సవాలను విజయవంతం చేయాలి -కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి.**







**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 15**

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మాతా శిశు సంరక్షణ వారి ఆరోగ్య పరిరక్షణకు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని వాటిని విజయవంతం చేయాలని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి పేర్కొన్నారు. ఈనెల 8వ తేదీ నుంచి ప్రారంభమైన పోషణ పక్వాడ్ పక్షోత్సవాల సందర్భంగా మంగళవారం కొమరోలు లోని ఏడవ నెంబరు అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఆ కార్యక్రమానికి కొమరోలు ఐసిడిసి సూపర్వైజర్ వసంత కుమారి అధ్యక్షత వహించగా ,ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి, కొమరోలు వైద్యాధికారి దేవరశెట్టి చంద్రశేఖర్, కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెచ్ ఇ ఓ ఆవులయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆ కార్యక్రమానికి హాజరైన గర్భవతులు బాలింతలు చిన్నారుల తల్లిదండ్రుల ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ, గర్భవతులు ,బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాయన్నారు. అందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులు, బాలింతలు చిన్నారులకు పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని సరఫరా చేస్తున్నాయని ఆయన తెలిపారు. వాటిని గర్భవతులు ,బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని ఆయన కోరారు. అంగన్వాడీ కేంద్రంలో




పనిచేస్తున్న టీచర్లు, ఆయాలు గర్భవతులు ,బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి మాట్లాడుతూ, ప్రతినెల అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భవతులు బాధితులు చిన్నారులకు పౌష్టిక విలువలతో కూడిన ఆహార పదార్థాలను కోడిగుడ్లను అందిస్తున్నామని ,అంతేకాక వారి ఆరోగ్య పరిరక్షణకు వైద్యారోగ్య శాఖ సిబ్బందితో పరీక్షలు చేయిస్తూ తమ సూచనలు సలహాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. గర్భవతులు గర్భం దాల్చిన అప్పటినుంచి కాన్పు అయ్యేంతవరకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తోపాటు తమ అంగన్వాడి కేంద్రాల టీచర్లు ఆయాలు ఇచ్చే సూచనలు సలహాలను పాటిస్తూ ఉండాలన్నారు . మూఢనమ్మకాల తో ఎట్టి పరిస్థితులలో కాన్పులను ఇళ్ల వద్ద చేయించుకోవద్దని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి కాన్పులు చేయించుకోవడం తల్లి బిడ్డకు శ్రేయస్కరమని తెలిపారు. అంతేకాక ప్రభుత్వం జననీ సురక్ష పథకం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులకు చేయించుకున్న మహిళలకు పారితోషికం కూడా అందజేస్తుందని, కాన్పు అనంతరం తల్లి బిడ్డను ప్రత్యేక వాహనంలో వారి ఇంటికి చేరవేస్తారని ఆమె తెలిపారు. పోషణ పక్వాడ్ పక్షోత్సవాలు ఈనెల 8వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయని ఈనెల 22వ తేదీ వరకు కొనసాగ నున్నాయని ఆమె పేర్కొంటూ, పోషణ పక్వాడ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్యాధికారి చంద్రశేఖర్ ,హెచ్ ఈ ఓ ఆవులయ్య ,ఏఎన్ఎం ఖాదర్ బీ మహిళలు గర్భవతులు బాలింతలు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆ కార్యక్రమంలో చిన్నారులకు ఎత్తు ,బరువులు, సరిచూసి వారి తల్లిదండ్రులను సూచనలు సలహాలు ఇచ్చారు. కాగా ప్రభుత్వం సరఫరా చేసిన పౌష్టికాహార పదార్థాలను గర్భవతులకు ఎంపీడీవో మస్తాన్వలి పంపిణీ చేశారు. ఆ కార్యక్రమంలో ఏడో నెంబర్ అంగన్వాడీ టీచర్ అరుణకుమారి, ఆయా హృదయస్వరి ,తోపాటు అంగన్వాడి టీచర్లు సుబ్బ రత్నం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల కాలేజీలో ఆణిముత్యాలు

**సత్తా చాటిన ఇంటర్ విద్యార్థినీలు -ప్రిన్సిపల్ పి చాముండేశ్వరి.**

**కాలేజికి గర్వకారణంగా మారిన ఇంటర్ ప్రథమ ద్వితీయ విద్యార్థినీలు.**

















**పెన్ పవర్, కంభం ఏప్రిల్ 15:**

కంభం గురుకుల పాఠశాలలో ఇంటర్ విద్యార్థినీలు సీనియర్ జూనియర్ 98 శాతం పైగా ఉత్తీర్ణతలు సాధించి కాలేజీకే గర్వకారణంగా నిలిచారని ప్రిన్సిపల్ పి .చాముండేశ్వరి తెలిపారు. ఇంటర్ పరీక్ష ఫలితాలు వెల్లడి కావడంతో ఎంతోమంది విద్యార్థినీలు మంచి మార్కులు సాధించి కాలేజీకి గర్వకారణంగా నిలిచారన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినీలు 1000 మార్కులకు సిహెచ్ .మౌనిక 956 పి .హిమబిందు 946 పి. భార్గవి 969 పి .అపర్ణ 965 అదేవిధంగా జూనియర్ ఇంటర్ వారు 94 శాతం పైగా ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు .ఎన్ .స్పందన 460 టీవీ .మీనాక్షి 446 బి. యశస్వి 406 పి .షర్మిల వసంత 414 మంచి మార్పులు సాధించారన్నారు. ఉత్తమ బోధన మంచి సత్ఫలితాలు ఇచ్చాయన్నారు .విద్యార్థినీలు సాధించిన మార్కులు పాఠశాలకు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులకు ఎంతో పేరు తెచ్చాయన్నారు. మంచి మార్కులు సాధించిన వారికి విద్యార్థినీ లకు కాలేజీ అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు.

# ఉపాధి హామీ పనులలో అవకతవకలను సహించం -పీడి జోసఫ్ కుమార్

**కొనకనమిట్ల పెన్ పవర్ ఏప్రిల్ 15**



మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో ఉపాధి హామి సిబ్బంది అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డ్వామా పీడీ జోసఫ్ కుమార్ హెచ్చరించారు.కొనకనమిట్ల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా గ్రామాల వారీగా ఉపాధి హామీ పనులకు ఎంత మంది వస్తున్నారనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పీడి మాట్లాడుతూ...మండలంలోని ప్రతి ఒక్క గ్రామంలో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని సిబ్బందికి సూచించారు.అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి 100 రోజులు పని కల్పించి ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం కూలీలతో పనులు చేయించాలని ఆదేశించారు.ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పనులకు వచ్చే కూలీలకు నీడ ఏర్పాటు చేసి మంచి నీరు,ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీడి లలిత కుమారి,ఎంపిడిఓ ఈశ్వరమ్మ,ఏపిఓ బుల్లెన రావు,టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# జయమ్మకు ఎమ్మెల్యే నివాళులు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 15**

చంద్రశేఖరపురం మండలంలోని పెద్ద గోగులపల్లి గ్రామానికి చెందిన మండల మాజీ ఉపాధ్యక్షురాలు పునుగుపాటి జయమ్మ సంవత్సరీకం సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరయ్యారు జయమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి వారి కుటుంబం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు, పెద్ద గోగులపల్లి మాజీ సర్పంచ్ పునుగుపాటి రవికుమార్, టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చినమాలకొండయ్య, చావా సుబ్బయ్య, బత్తుల వెంకటాద్రి, సిఎస్పురం సర్పంచ్ శ్రీ రామ్ పద్మావతి, జగన్నాథం లక్ష్మి, అట్లూరి రామకృష్ణంరాజు, కే వెంకటస్వామి, కె వెంకట కొండయ్య గల్లా చెన్నయ్య, చావా శేఖర్, పునుగుపాటి వెంకటేశ్వర్లు, నాగరాజు టిడిపి నాయకులు హాజరై నివాళులర్పించారు.

# కేజీబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన హేమలత





**త్రిపురాంతకం పెన్ పవర్ ఏప్రిల్ 15**

త్రిపురాంతకం మండలం లో కేజీబివి పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిసిడిఓ హేమలత పాల్ లాబ్ ను పరిశీలించడం జరిగింది. పాల్ లాబ్ సెటప్ ను మరియు యుసేజ్ ను పరిశీలించి టీచర్లకు తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. విద్యార్థినులకు అందించి మధ్యాహ్న భోజనంను పరిశీలించి విద్యార్థినులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు 100 % రిజల్ట్ సాధించినందుకు అభినందనలు తెలియజేయడం జరిగింది. .జిసిడిఓ హేమలత తో పాటు ప్రిన్సిపాల్ వసుమతి,పాల్ లాబ్ టీం మెంబర్ డి కాశిం వలి, ఉన్నారు.

